క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ


నర్సాపూర్ రూరల్: చెక్కును అందజేస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: మండలంలోని చిన్నచింత కుంట గ్రామానికి చెందిన వెంకటస్వామి గౌడ్‌కు రూ.1లక్ష 25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ అశోక్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ రవి గౌడ్ పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన కొమ్మట రమేశ్ కుటుంబానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సహకారంతో రూ. 90వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అతని భార్య లక్ష్మికి జెడ్పీటీసీ విజయ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో లింగం, జాల పోచయ్య, ఎమ్మార్పీ ఎస్టీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీకాంత్, పోచయ్య, దేవరాజ్, శ్రీనివాస్, నర్సగౌడ్, సాయిలు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం పంచాయతీరాజ్ డీఈ నర్సింలు మంగళవారం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట ఏఈ మధు, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు భిక్షపతి, మధురావు, నాయకులు నర్సింలు, సాదు వెంకట్, జ్ఞానేశ్వర్, కార్యదర్శి స్వామిగౌడ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 12న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను సంఘం సభ్యులు ఆవిష్కరించారు. సంఘం జిల్లా కమిటీ సభ్యుడు నవీన్, మండల నాయకులు పాల్గొన్నారు.

రసాయనాలను తగ్గించాలి

వెల్దుర్తి(తూప్రాన్): వరిసాగులో రసాయనాలను మోతాదు మేరకు వాడాలని, దశల వారీగా వినియోగించాలని కేవీకే శాస్త్రవేత్తలు రవి, ప్రతాప్‌లు రైతులకు సూచించారు. మంగళవారం మాసాయిపేట్ మండల కేంద్రంలో రైతులకు వరిపంట సాగు, చీడపీడల నివారణ చర్యల అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఈఓలు రజిత, రేవతి, సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, నర్సింహ, శంకర్, విఠల్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, ఉప సర్పంచ్ రామస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, రైతు కోఆర్డినేటర్‌లు కిషన్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ మేకింగ్ పోటీలు

మెదక్‌జోన్: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రం మెదక్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు పోస్టర్‌మేకింగ్ పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ అందజేయాలి

మనోహరాబాద్(తూప్రాన్): హెచ్ఎండీఏ నియమాల ప్రకారం ప్లాట్ల లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందజేయాలని గౌతోజీగూడెం గ్రామస్తులు తహసీల్దార్ భిక్షపతికి తీర్మాన పత్రాన్ని అందజేశారు. మంగళవారం మనోహరాబాద్ మండలంలోని గౌతోజీగూడెం గ్రామంలో సర్పంచ్ వెంటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేణుకుమార్, కార్యదర్శి నందిని, సర్వేయార్ దత్త స్వరూప్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులున్నారు.

ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆయా గ్రామాల విద్యార్థులకు సర్పంచ్ కాజిపేట రాజేందర్ ఉచితంగా బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సరోజ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారులకు షాక్ ఇస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

కొల్చారం(నర్సాపూర్): కొల్చారం ట్రాన్స్‌కో అధికారులు వినియోగదారులకు షాక్ ల మీద షాక్ ఇస్తున్నారు. మొన్నటికి మొన్న దుంపల కుంట చౌరస్తాలో వినియోదారునికి నెలకు రూ.6 లక్షలకు పైగా బిల్లు ఇచ్చారు. అధికారులు, తాజాగా అదే రకమైన విద్యుత్ బిల్లును ఓ వినియోగదారునికి ఇచ్చి అయోమయానికి గురిచేస్తున్నారు. మండలంలోని సంగాయిపేట గ్రామానికి దర్జీ దుర్గయ్యకు గ్రామంలో గుంట వ్యవసాయ భూమి కూడా లేదు. అయినా జూన్ నెలలో దుర్గయ్య సర్వీస్ నెంబర్ 77616 90287 పై వ్యవసాయ బోరు విద్యుత్ బకాయి బిల్లు రూ.18,719లు ఆన్‌లైన్ బిల్లు అందించారు. 2019లో కూడా ఈ రకమైన బిల్లు ఇచ్చారని దుర్గయ్య కుమారుడు రాజు మంగళవారం విలేకరులతో ఆవేదన వ్యక్తం చేశాడు.

వైభవంగా ఆషాఢ బోనాలు


కౌడిపల్లి(నర్సాపూర్): బోనాలతో మహిళలు


టేక్మాల్(మెదక్): కుసంగిలో బోనాలతో మహిళలు

పెద్దశంకరంపేట(మెదక్): ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం పెద్దశంకరంపేటలో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం భవాని మాతకు, ప్రియాంక కాలనీలో రేణుకా ఎల్లమ్మకు మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకట్రావ్‌పేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ కు గౌడకులస్తులు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమలో మాజీ ఎంపీపీ యాదాగౌడ్, మాజీ సర్పంచ్, గౌడసంఘం అధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, నాయకులు వెంకట్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశంగౌడ్, శేఖర్‌గౌడ్, వీరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయానికి మంగళవారం బోనాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు యూసుఫ్, మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, గ్రామ పెద్దలు రామగళ్ల అంజయ్య, కందులూరి సంగమేశ్వర్ గౌడ్, విక్రమ్‌గౌడ్ పాల్గొన్నారు.


పెద్దశంకరంపేటలో...

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ


కొల్చారం(నర్సాపూర్): ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కొల్చారం(నర్సాపూర్): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని రంగంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్థాలపై ప్లాట్ కార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ కొనసాగించారు. ర్యాలీలో ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ సుదర్శన్ , పాఠశాల హెచ్ఎం ఖాజాఅలీ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో మండల వైద్యాధికారి వికాస్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వేదశ్రీ, శ్రీహర్ష, విధాత్రి, కవిత, సిబ్బంది శ్రీదేవి,యాదయ్య, వెంకటరమణ, పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక


బీజేపీలో చేరిన కూచారం తండావాసులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామ పంచాయతీ పరిధిలోని కూచారం తండాకు చెందిన 20 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే రాజేందర్ తండా వాసులకు తన నివాసంలో బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మెదక్ పార్లమెంటరీ బీజేపీ కన్వీనర్ రాంమ్మోహన్‌గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, మెదక్ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు రాజునాయక్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

'రేవంత్ వ్యాఖ్యలు సరికావు'

శివ్వంపేట(నర్సాపూర్): వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ వ్యవసాయ సాగుకు ఉచిత విద్యుత్ ఇస్తుండడంతో రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. ఇది ఇష్టంలేనిరేవంత్‌రెడ్డి రైతులకు నష్టం చేసేలా మూడు గంటలు ఇస్తే సరిపోతుందని సరికాదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'నాయకులపై చర్యలు తీసుకోవాలి'

రామాయంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీ నియమాలను ఉల్లంఘించిన నాయకులపై చర్యలు తీసుకోవాలని పార్టీకి చెందిన పట్టణ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, పట్టణ ఉపాధ్యక్షుడు దండు శివశంకర్, ఓబీసీ సెల్ పట్టణాధ్యక్షుడు చింతల స్వామి, మాజీ అధ్యక్షుడు డాకి స్వామి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... పార్టీకి చెందిన కొందరు నేతలు ఆగ్రహంతో పీసీసీ సభ్యుడు సుప్రభాతరావు ఇంటికి వెళ్లడం తగదన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు రవితేజ, సంపత్, నరేశ్, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ


భౌతికాయానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: అనారోగ్యంతో మృతి చెందిన మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బడికోటి విఠల్‌రెడ్డికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. మంగళవారం మెదక్‌లోని ఆయన స్వగృహానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మెదక్ ఏఎంసీ చైర్మన్ జగపతి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి విఠల్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా కార్యదర్శులు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రమైన చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మురికి కాలువల చుట్టూ బ్లీచింగ్ పౌడర్ వేయించాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కమ్యూనిటీ సోక్‌పిట్స్‌లు తప్పకుండా ఉండాలన్నారు. అన్నింటితో పాటు గ్రామాలలో విరివిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ శ్రీనివాస శర్మ, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

పఠనోత్సవంపై అవగాహన

కొల్చారం(నర్సాపూర్): మండల పరిధిలోని రంగంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు మంగళవారం పఠనోత్సవం పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఖాజాఅలీ మాట్లాడుతూ.. చదవడం నేర్చుకోవాలి, నేర్చుకోవడానికి చదవాలి అన్న నినాదంతో పాఠశాలలోని విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా విద్యార్థులతో పద్యాలు, కథలు, పాట వంటివి చదివిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన

చిన్నశంకరంపేట(మెదక్): ప్రతీ విద్యార్థి పఠనోత్సవం అలవర్చుకోవాలని నోడల్ విద్యాధికారి విశ్వనాథం అన్నారు. చిన్నశంకరంపేట శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ గణేశ్, జెడ్పీపాఠశాల పీడీ రతన్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల పాఠశాలల్లో గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పొలంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పఠనోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సిద్ధరాములు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కొల్చారం(నర్సాపూర్): ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అల్లాదురం(మెదక్): గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అల్లాదుర్గం ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పుస్తకాలు చదువుతూ జ్ఞానాన్ని పొందాలని నినాదాలు చేశారు. ఇందులో పాఠశాల హెచ్ఎం ధనంజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు పూజలు


ఎల్లమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లి ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. కర్నాల్‌పల్లిలో జరిగే వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం బీజేపీ నాయకులతో గ్రామాల్లోని సమస్యలతో పాటు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్, నాయకులు గోవింద్, మాజీ ఎంపీపీ పాండు, రఘువీర్‌రావు, సంతోష్‌రెడ్డి, నర్సింలుతో పాటు పలు గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భిక్షపతి


పూజలు చేస్తున్న భిక్షపతి

అల్లాదుర్గం(మెదక్): రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన మఠం భిక్షపతి మంగళవారం అల్లాదుర్గంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింలు, ఎంపీటీసీ దశరథ్, రామాగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు ప్రవీణ్, సంతోష్, శ్రీకాంత్, పాండు తదితరులు ఉన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు


మట్టి తరలింపుతో బిచ్చ రేణికుంటలో ఏర్పడిన గుంతలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని లింగాపూర్‌లోని బిచ్చ రేణికుంట నుంచి అక్రమంగా రాత్రి వేళలో మట్టిని తరలిస్తున్నారు. దీంతో కుంటలో పెద్ద ఎత్తున జేసీబీలతో తవ్వకాలు జరిపి మట్టి తరలించడంతో పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదంగా మారుతున్నాయి. వర్షాలు పడి కుంటలోకి నీరు వస్తే జేసీబీ గుంతలు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టిని నిలిపివేసి కుంటను కాపాడాలని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి


శివ్వంపేటలో కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న మహేందర్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆరవ రోజు మంగళవారం పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. వీరికిసీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగిస్తామని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెంటయ్య తెలిపారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు అంబేడ్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, కార్మిక సంఘం అధ్యక్షుడు ఎల్లం, మండల జీపీ కార్మికులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో నిర్వహించిన జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెకు డీఎస్పీ నాయకులు వంట వార్పు చేసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు, శాంతి కుమార్, బీఎస్పీ నాయకులు రవి గౌడ్, దేవయ్య, రత్నయ్య, తదితరులు ఉన్నారు.

◆ **పౌష్టికాహారం అందించాలి**

మనోహరాబాద్(తూప్రాన్): అంగన్‌వాడీలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, సీజలన్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ నాగభూషణం అన్నారు. మంగళవారం మండలంలోని రంగాయపల్లి గ్రామ అంగన్‌వాడీలో ఐటీసీమిషన్ సునేహరకల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఐటీసీ ప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ **విద్యాసంస్థల బంద్‌కు మద్దతు**

టేక్మాల్(మెదక్): ఈనెల 12న తలపెట్టిన వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ పిలుపుకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వైఎస్సార్ టీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి నరేష్ తెలిపారు. మంగళవారం ఆయన టేక్మాల్‌లో మాట్లాడుతూ... విద్యా రంగంలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

◆ **కార్యకర్తలకు అండగా ఉంటాం**

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామని ఎవరు కూడా అధైర్యపడొద్దని పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, పీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతరావు అన్నారు. మంగళవారం మండలంలోని మిర్జాపల్లి, శాలిపేట, టీ.మాందాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, మెదక్ టౌన్ కౌన్సిలర్ లింగం, విక్రమ్, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

◆ **ఇంటింటికీ మొక్కల పంపిణీ**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి గ్రామంలో ఇంటింటికీ హరితహారం ఐదు మొక్కలను మంగళవారం సర్పంచ్ జ్యోతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీపతి, గ్రామ కార్యదర్శి భానుకుమార్ ఉన్నారు.

◆ **సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు**

మనోహరాబాద్(తూప్రాన్): సీజనల్ వ్యాధులు, మహిళా ఆరోగ్యంపై పలు జాగ్రత్తలు పాటించాలని, పీహెచ్‌సీకి వచ్చే రోగులకు తగిన చికిత్సలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణమూర్తి వైద్యులకు సూచించారు. మంగళవారం మనోహరాబాద్ పీహెచ్‌సీలో వైద్యులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి వచ్చిన రోగులతో, మహిళలతో మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యురాలు జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ తదితతులున్నారు.

◆ **ఉప తహసీల్దార్‌గా షఫియొద్దీన్**

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట ఉప తహసీల్దార్‌గా నియమితులైన ఎండీ షఫియొద్దీన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన ఉప తహసీల్దార్ ప్రభుదాస్ తూప్రాన్‌కు బదిలీపై వెళ్లారు.

◆ **వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

చేగుంట(తూప్రాన్): పాతపెన్షన్ విధానం అమలు కోసం నిర్వహిస్తున్న పాతపెన్షన్ విధాన సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. మంగళవారం చేగుంట ఉన్నత పాఠశాలలో పాత పెన్షన్ సాధన సంకల్పరథయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవయ్య, చరణ్‌సింగ్, చంద్రం, యాదవ రెడ్డి, రత్నాకర్, అశోక్, రమేశ్, పలువురు టీఎస్ సీపీఎస్ ఈయూ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడిగా తార్యానాయక్**



రామాయంపేట(మెదక్): మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మండలంలోని బాపనయ్య తండాకు చెందిన తార్యా నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు కమిటీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రేం రాథోడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో పదవి కేటాయించినందుకు గాను తార్యానాయక్ పార్టీ నాయకులకు, జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రేం రాథోడ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ **చిలప్‌చెడ్ ఇన్‌చార్జ్ ఎంపీఓగా శ్రీనివాస్ శర్మ**

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల ఇన్‌చార్జ్ ఎంపీఓగా వైద్య శ్రీనివాస్ శర్మ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. నర్సాపూర్ ఎంపీఓగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన చిలప్‌చెడ్‌కు ఇన్‌చార్జ్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే, సమస్య పరిష్కరించేలా చర్య తీసుకుంటానన్నారు.

◆ **కిషన్‌రెడ్డిని కలిసిన నాయకులు**

చిన్నశంకరంపేట(మెదక్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో చిన్నశంకరంపేట మాజీ జెడ్పీటీసీ సురేందర్‌నాయక్‌తో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు క్రియాశీలంగా పని చేయాలని కిషన్‌రెడ్డి సూచించినట్లు మల్లారెడ్డి తెలిపారు.

◆ **ఆర్థిక సాయం**

రామాయంపేట(మెదక్): మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సందరబోయిన వసంత అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం కాంగ్రెస్ నాయకులు, మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు వేర్వేరుగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్యాంరెడ్డి, ఎంపీటీసీ నాగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **కట్టు కాలువ పూడ్చివేత**

శివ్వంపేట(నర్సాపూర్): చెరువులోకి వచ్చే వర్షపు నీటి కట్టు కాలువను పూడ్చివేశారని రైతులు ఆరోపించారు. మండలంలోని పూర్వ చెన్నాపూర్ పంచాయతీ పరిధిలోని సమ్య తండాలో భూమి కొనుగోలు చేసిన వ్యక్తి భూమిని చదును చేస్తు కట్టు కాలువను పూడ్చి వేశాడని రైతులు వాపోయారు.

◆ **రైతుబీమాకు దరఖాస్తుల స్వీకరణ**

టేక్మాల్(మెదక్): ఈనెల 18 వరకు నూనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులందరూ రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి రాం ప్రసాద్ మంగళవారం తెలిపారు.

◆ **అంగన్‌వాడీ కేంద్రాలకు స్టాంప్ గుడ్లు**

శివ్వంపేట(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం స్టాంప్ వేసిన గుడ్లు సరఫరా చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ముద్రణతో కూడిన గుడ్లు ఈ నెల నుంచి సరఫరా చేశారని ఐసీడీఎస్ మండల సూపర్ వైజర్ సంతోష అన్నారు.

◆ **హరితహారం పరిశీలన**

చిన్నశంకరంపేట(మెదక్): హరితహారం కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని మిర్జాపల్లి, కామారం గ్రామాల్లో హరితహారం కార్యక్రమాన్ని, హరితనర్సరీలను పరిశీలించారు.

◆ **వసతి గృహం పరిశీలన**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ మంగళవారం సందర్శించారు. ఈ పరిశీలనలో హాస్టల్ వార్డెన్ సత్యం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

◆ **సన్మానం**

చేగుంట(తూప్రాన్): పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలకు విరాళాలు అందిస్తున్న రఫీని మంగళవారం ముస్లిం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో షకీల్, జలీల్, రహీమొద్దీన్, కాలేద్, నాయకులు ఉన్నారు.

◆ **సీసీరోడ్డు నిర్మాణం ప్రారంభం**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని సప్తగిరి కాలనీలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు సూరిబాబు, భూపాల్, నాయకులు ఉన్నారు.

◆ **విద్యార్థులకు క్విజ్ పోటీలు**

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం ఎస్ఎస్పీఎల్ క్యూబ్ హైవే సంస్థ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ మోహినోద్దిన్ సిబ్బంది పాల్గొన్నారు.

◆ **వైద్యుల సేవలు హర్షణీయం**



తూప్రాన్: కరోనా సమయంలో ప్రాణాలు లెక్కచేయకుండా వైద్యులు అందించిన సేవలు అమోఘమని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో పరందామన్, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్, పట్నాయక్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ అమర్ సింగ్, సిబ్బంది, ఫౌండేషన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, రక్ష ఇన్‌చార్జ్ వేంకటపతి రాజు, పోచలు, గోపి నాయక్‌లు పాల్గొన్నారు.

◆ **ఉచిత వైద్య శిబిరం**

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట పంచాయతీ కార్యాలయంలో సీఎంఆర్ ఆస్పత్రి సిబ్బంది నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు 86 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు రికార్డు అసిస్టెంట్ వినోద్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండల్, వెంకటేశ్, సింహయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

◆ **నేడు బీఆర్ఎస్ నిరసన ర్యాలీ**

మెదక్ మున్సిపాలిటీ: నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మెదక్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తామని పార్టీ పట్టణాధ్యక్షుడు గంగాధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసిస్తూ ఈ నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు.